సాక్షి విశాఖపట్నం

ఆదివారం । 24 । డిసెంబర్ । 2023

• సాగరతీరంలో శాంతాక్లాజ్‌ల సందడి



జీచ్‌రోడ్డు: క్రిస్మస్ పురస్కరించుకుని యాక్మీ ఆధ్వర్యంలో శనివారం వైఎంసీఏ నుంచి ఆర్కే బీచ్ వరకు శాంతా క్లాజ్‌ల ర్యాలీ జరిగింది. శాంతా క్లాజ్ వస్త్రధారణలో చిన్నారులు సందడి చేశారు. ముందుగా ఈ ర్యాలీని ఫాదర్ సురేష్‌బాబు ప్రారంభించారు. చిన్నారులు, పెద్దలు సందర్శకులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.



40 ఏళ్ల కల.. నెరవేరిన వేళ

- 14 గ్రామాలకు తీరిన రైల్వే గేటు కష్టాలు
- 4 ట్రాక్‌ల కింద సబ్‌వే పనులు పూర్తి
- సోమవారం చేపట్టనున్న మిగిలిన పనులు



పనులు పరిశీలిస్తున్న డిప్యూటీ మేయర్ శ్రీధర్



సిమెంట్ నిర్మాణాలను అమర్చుతున్న సిబ్బంది

గోపాలపట్నం: 14 గ్రామాలు.. 40 ఏళ్ల కల సాకారమవుతోంది. కొత్తపాలెం పరిసర గ్రామాల ప్రజల దారి కష్టాలకు మోక్షం లభించనుంది. 2020లో ఇక్కడ అండర్ పాస్ నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్ రాగా.. ఎట్టకేలకు వారం కిందట పనులు ప్రారంభించారు. చంద్రానగర్ వైపు సింహాచలం రైల్వేస్టేషన్ వెనుక శనివారం పరిమిత ఎత్తులో సబ్‌వే(అండర్ పాస్) పనులు చేపట్టారు. నాలుగు ట్రాక్‌ల కింద ఈ పనులు పూర్తవ్వగా.. సోమవారం మరో రెండు ట్రాక్‌ల కింద పనులు చేపడతామని రైల్వే అధికారులు ప్రకటించారు.

కొత్తపాలెం, పరిసర 14 గ్రామాల ప్రజలు గోపాలపట్నం వెళ్లేందుకు మధ్యలో ఆరు రైల్వే ట్రాక్‌లు ఉన్నాయి. ఒకటి స్టీల్‌ప్లాంట్‌కు, రెండోది గంగవరం పోర్టుకు కాగా.. మిగిలిన ట్రాక్‌ల మీదుగా దువ్వాడ, కిరండూల్, శ్రీకాకుళం రోడ్ వైపు రైళ్ల రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ ట్రాక్‌లు దాటాలంటే ఇక్కడ ప్రజలు పడే అవస్థలు అన్నీ ఇన్నీ కావు. ఒక్కసారి గేటు పడిందా.. గంటల తరబడి వేచి ఉండాల్సిందే. ఇంకా చెప్పాలంటే గేటు తెరిచే సమయం కంటే.. మూసే సమయమే ఎక్కువ. అత్యవసర సమయాల్లో అంబులెన్స్, అగ్నిమాపక యంత్రాలు కూడా వచ్చే పరిస్థితి లేదు. అంబులెన్స్‌లు రాక.. కార్లు, ఆటోల్లోనే రోగులను ఆస్పత్రులకు తీసుకెళ్లేవారు. కొన్ని సందర్భాల్లో రోగుల ప్రాణాలు నిలబెట్టలేకపోయేవాళ్లమని ఇక్కడ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ ఫ్లైవోవర్ లేదా అండర్ పాస్ నిర్మించాలని ఎప్పటి నుంచో ప్రజలు కోరుతున్నారు. గతంలో గోపాలపట్నం, విమాననగర్ ప్రాంతాల్లో అండర్ పాస్‌లు నిర్మించడం వల్ల విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. అయితే అటువైపుగా రాకపోకలు సాగించేందుకు చాలా సమయం వెచ్చించాల్సి వస్తోంది. ఎట్టకేలకు ఈ కష్టాలకు చెక్ పడింది.

రైల్వే ట్రాక్‌లు కట్ చేసి..

వారం రోజుల కిందట ఇక్కడ అండర్ పాస్ పనులు ప్రారంభమయ్యాయి. తొలుత ట్రాక్‌ల సమీపంలో పొక్లెయిన్లతో భారీ గొయ్యిలు తవ్వారు. శనివారం ఉదయం 6.20 గంటలకు ట్రాక్‌లు కట్ చేసి దారిని ఏర్పాటు చేశారు. భారీ క్రేన్ల సాయంతో ఒక్కో సిమెంట్ బాక్స్‌ను తవ్విన చోట అమర్చారు. ఆ తర్వాత మట్టిని కప్పారు. మొత్తం నాలుగు ట్రాక్‌ల కింద పనులు చేపట్టగా.. సాయంత్రం 6.30 గంటలకు పూర్తయ్యాయి. ఆ సమయంలో మిగిలిన రెండు ట్రాక్‌లపై రైళ్లను నడిపారు. వాల్తేరు డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్ పనులను పర్యవేక్షించారు. రైల్వేలోని వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు, సిబ్బంది, కార్మికులు ఇందులో భాగస్వాములయ్యారు.

3 నుంచి సింహాచలం స్టేషన్‌లో పనులు

వాల్తేరు డివిజన్‌లో ఈ ఆరు లైన్ల మేర అండర్ పాస్ ప్రాజెక్ట్ అతి పెద్దదని డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్ తెలిపారు. శనివారం నాలుగు లైన్ల మేర పనులు పూర్తి చేశామని, మిగిలిన రెండు లైన్ల పనులు సోమవారం చేపడతామని వెల్లడించారు. రక్షణ గోడ, రహదారి వంటి పనులను కొద్ది రోజుల్లో పూర్తి చేస్తామని వెల్లడించారు. ఇక్కడ సబ్‌వే నిర్మాణానికి 2020లో రూ.9 కోట్లు మంజూరు కాగా.. ఈ ఏడాది జూలైలో డీపీఆర్‌కు ఆమోదం లభించిందన్నారు. సింహాచలం రైల్వేస్టేషన్ అభివృద్ధిలో భాగంగా ఇక్కడ అండర్ పాస్ పనులు వేగవంతం చేశామన్నారు. జనవరి 3 నుంచి స్టేషన్ అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. ఆధ్యాత్మికత ఉట్టిపడేలా.. అప్పన్న భక్తులు, ప్రయాణికులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని డీఆర్ఎం వివరించారు.

ఈ ప్రాంతం మరింత అభివృద్ధి



రైల్వే గేట్ల సమస్య తీరనుంది. ఇక్కడ గేట్లు ఎప్పుడు మూస్తారో... ఎంత సేపు మూస్తారో.. ఎప్పుడు తెరుస్తారో.. తెలియని పరిస్థితి ఉంది. అండర్ పాస్ నిర్మాణం పూర్తయితే మా కష్టాలు తీరుతాయి. అంబులెన్స్‌లు రాకపోకలు సాగిస్తాయి. ఈ దారి చాలా సౌకర్యవంతంగా ఉంటుంది. సింహాచలం స్టేషన్ అభివృద్ధి చెందితే మా ప్రాంతం రూపురేఖలు మారుతాయి. ఇన్నాళ్లకు మా కల నెరవేరుతోంది

– ఎస్.ఈశ్వరరావు, యల్లపువానిపాలెం



చురుగ్గా సాగుతున్న అండర్ పాస్ నిర్మాణం

ఉత్తర ద్వార వైభవం





సింహగిరిపై స్వామికి తిరువీధి నిర్వహిస్తున్న అర్చకులు, పల్లకీ మోస్తున్న ఈవో శ్రీనివాసమూర్తి



ఉత్తరద్వార దర్శనానికి క్యూల్లో ఉన్న భక్తులు (ఇన్‌సెట్) వైకుంఠవాసుడిగా దర్శనమిస్తున్న స్వామి

- శేషతల్పంపై వైకుంఠవాసుడిగా దర్శనమిచ్చిన అప్పన్న
- పరవశించిన భక్తజనం

సింహాచలం: వైకుంఠ వాసా పాహిమాం.. పాహిమాం .. అనాథరక్షకా పాహిమాం.. పాహిమాం అంటూ భక్తుల శరణఘోషతో సింహగిరి మార్మోగింది. ముక్కోటి ఏకాదశి సందర్భంగా శనివారం సింహాచల శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి ఉత్తరద్వార దర్శనం కనులపండువగా జరిగింది. ఆలయ ఉత్తర రాజగోపురంలో శ్రీదేవి, భూదేవి సమేతుడై స్వామి శేషతల్పంపై కొలువుదీరగా.. భక్తులు తనివితీరా దర్శించుకున్నారు.

ఒంటిగంట నుంచి వైదిక కార్యక్రమాలు

శనివారం తెల్లవారుజామున ఒంటి గంట నుంచి వైదికులు పూజలు నిర్వహించారు. స్వామిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ఆరాధన చేశారు. స్వామివారి ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని వైకుంఠవాసుడిగా అలంకరించారు. శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను విశేషంగా తీర్చిదిద్దారు. అనంతరం స్వామిని, అమ్మవార్లను మేలిముసుగులో ఉంచి శేషతల్పంపై వేంజేపచేసి ఆలయ బేడామండపంలో తిరువీధి నిర్వహించారు. ఆలయ ఉత్తరద్వారం వద్ద కొంతసేపు వేంజేపచేసి స్వామిపై ఉన్న మేలిముసుగు తొలగించారు. అక్కడ తొలిదర్శనాన్ని దేవస్థానం అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్‌గజపతిరాజుకు అందజేశారు. అక్కడి నుంచి స్వామిని తీసుకెళ్లి ఆలయ ఉత్తరరాజగోపురంలో వేదికపై వేంజేపచేశారు. ఉదయం 5.30 నుంచి 11.30 గంటల వరకు భక్తులకు దర్శనాన్ని అందజేశారు. అనంతరం స్వామికి సింహగిరి మాడవీధిల్లో తిరువీధి ఉత్సవం నిర్వహించారు. ఆలయ స్థానాచార్యులు టి.పి. రాజగోపాల్, ప్రధానార్చకుడు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, పురోహిత్ అలంకారి కరి సీతారామాచార్యులు, అర్చకులు సాతులూరి నరసింహాచార్యులు, రాజీవ్‌లోచన్ పూజలు నిర్వహించారు.





స్వామికి నమస్కరిస్తున్న చిన్నారులు, భక్తులు

విశేషంగా ఏర్పాట్లు

దేవస్థానం ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో అన్నిశాఖల సమన్వయంతో విశేషంగా ఏర్పాట్లు చేశారు. అలాగే డీసీపీ ఆనంద్‌రెడ్డి, నార్త్ ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి ఆధ్వర్యంలో పోలీసులు పెద్ద ఎత్తున బందోబస్తు నిర్వహించారు. క్యూల్లో భక్తులకు, చిన్నారులకు బిస్కట్లు, మంచినీరు అందజేశారు. అడవివరం ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశారు. దర్శనానంతరం భక్తులకు ఉచిత ప్రసాదాన్ని అందజేశారు.

దర్శించుకున్న ప్రముఖులు

శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి ఉత్తరద్వార దర్శనాన్ని పలువురు ప్రముఖులు చేసుకున్నారు. విశాఖ శ్రీశారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి, మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు, ఎమ్మెల్సీ కుంబా రవిబాబు, విశాఖ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరధర్, మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, ఏయూ మాజీ వీసీ ప్రసాద్‌రెడ్డి, ఇంటిలిజెన్స్ ఎస్పీ రామ్మోహన్, ఆర్డీవోలు భాస్కరరెడ్డి, సూర్యకళ, డీఈవో చంద్రకళ, దేవస్థానం ట్రస్ట్‌బోర్డు సభ్యులు గంట్ల శ్రీనుబాబు, సంపంగి శ్రీనివాసరావు, దినేష్‌రాజ్, దొడ్డి రమణ, కె.నాగేశ్వరరావు, వంకాయల సాయినిర్మల, ముదుండి రాజేశ్వరి, సువ్వాడ శ్రీదేవి, పెనుమత్స శ్రీదేవివర్మ, బయ్యవరపు రాధ, పంచాడి పద్మ, దశమంతుల రామలక్ష్మి, ప్రత్యేక ఆహ్వానితులు చందు యాదవ్, శేషారత్నం, వరలక్ష్మి స్వామిని దర్శించుకున్నవారిలో ఉన్నారు.

సింహాచలం.. మహా క్షేత్రం స్వరూపానందేంద్ర సరస్వతి



స్వామి సేవలో శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి

సింహాచలం క్షేత్రం మహా క్షేత్రమని, యావత్ భారతదేశంలో ఉన్న నారసింహ క్షేత్రాల్లో కల్లా ఎంతో ప్రాముఖ్యమైనదని శ్రీ శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి తెలిపారు. వరాహ లక్ష్మీ నృసింహస్వామి ఉత్తరద్వార దర్శనం చేసుకున్న అనంతరం స్వామీజీ మీడియాతో మాట్లాడారు. ముక్కోటి ఏకాదశి రోజున మహా విష్ణువు స్వరూపాన్ని దర్శిస్తే ఐశ్వర్యం, భోగ భాగ్యాలు సిద్ధిస్తాయని తెలిపారు. భగవంతుడి కృప దేశానికి, రాష్ట్రానికి పరిపూర్ణంగా ఉండాలని కోరుకుంటున్నట్టు చెప్పారు.

వైభవుడి దర్శనానికి బారులు





వైభవ వేంకటేశ్వర స్వామి దర్శనానికి క్యూలో ఉన్న భక్తులు

మురళీనగర్: వైకుంఠ ఏకాదశి సందర్భంగా కప్పరాడ ఎన్‌జీజీవోస్ కాలనీలోని వైభవ వేంకటేశ్వర స్వామిని వైకుంఠ నారాయణుడిగా ప్రశాంత చిత్తుడిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. స్వామిని దర్శించుకోవడానికి భక్తులు వేలాదిగా తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం, పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఉదయం 5.30 నుంచి రాత్రి 9 గంటల వరకు దర్శనాలు కొనసాగాయి. రాత్రి 9 గంటల తర్వాత స్వామికి పవళింపు సేవ జరిగింది. స్వామిని శారదాపీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర స్వామితోపాటు ప్రముఖులు దర్శించుకున్నారు.

అదిగో అల్లదివో వైకుంఠధామం



శ్రీవారి దర్శనానికి బారులు తీరిన భక్తులు



పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

కొమ్మాది: వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా రుషికొండలోని శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వరస్వామి భక్తులకు వైకుంఠ నారాయుడిగా దర్శనమిచ్చారు. సర్వాభరణాలు, మహాలక్ష్మి గోదాదేవి సమేతంగా ఉత్తర ద్వారంలో స్వామిని శనివారం 4 గంటల నుంచి భక్తులకు దర్శించుకున్నారు. కొండ దిగువ భాగం నుంచి, మెట్ల మార్గం, ఆలయ వెనుక భాగం రోడ్డు వరకు భక్తులు బారులు తీరారు. ఈ సందర్భంగా శ్రీవారి ఆలయాన్ని వివిధ వర్ణాల పూలతో అలంకరించారు. ఆలయ ప్రాంగణంలో ఉత్సవ మూర్తులకు టీటీడీ అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. వేలాదిగా వచ్చే భక్తులకు కార్తీక దీపోత్సవ కమిటీ, యూనియన్ బ్యాంక్ విశాఖ బ్రాంచ్ బృందం ప్రసాదాలు, తాగునీరు అందించారు. ఆలయ ఏఈవో జగన్ మోహనాచార్యులు పర్యవేక్షించారు.

ఉత్సాహంగా 'ఆడుదాం ఆంధ్రా' ర్యాలీ



ర్యాలీని ప్రారంభిస్తున్న జేసీ విశ్వనాథన్

విశాఖ స్పోర్ట్స్: విశాఖ సాగరతీరంలో శనివారం 'ఆడుదాం ఆంధ్రా' అవగాహన ర్యాలీ ఉత్సాహంగా సాగింది. ఆర్.కె.బీచ్‌లోని కాళీమాత ఆలయం చెంత జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. మూడు కిలోమీటర్ల మేర సాగిన పరుగులో పలు క్రీడలకు చెందిన ఔత్సాహికులు పాల్గొన్నారు. బీచ్‌రోడ్డులో ఉల్లాసంగా పరుగెడుతూ.. వైఎస్సార్ విగ్రహం వద్ద ముగించారు. తొలుత జేసీ మాట్లాడుతూ తొలిస్థాయి పోటీలు ఈ నెల 26 నుంచి గ్రామ పంచాయతీ /వార్డు స్థాయిలో ప్రారంభమవుతాయని చెప్పారు. గ్రామ/వార్డు సచివాలయాల జిల్లా ఇన్‌చార్జి ఆర్.పూర్ణిమా దేవి, డీఈవో ఎల్ చంద్రకళ, ఆసియన్ మెడలిస్ట్ చింతా ప్రతాప్‌కుమార్, డీఎస్‌డీవో జూన్ గాలియట్ పాల్గొన్నారు.



ఆడుదాం ఆంధ్రా మస్కట్ కిట్టూతో చిన్నారులు



మస్కట్‌తో ఔత్సాహిక క్రీడాకారుల సందడి

మరో నలుగురికి కరోనా

మహారాణిపేట: జిల్లాలో మరో నలుగురికి కరోనా సోకింది. దీంతో మొత్తం కేసుల సంఖ్య ఏడుకు చేరింది. వీరి నుంచి సేకరించిన నమూనాలను జీనోమ్ సీక్వెన్సింగ్ కోసం పుణె పంపినట్లు ఏఎంసీ ప్రిన్సిపాల్ జి.బుచ్చిరాజు తెలిపారు. వీరికి సోకింది ఏ వేరియంట్ అన్న విషయం నిర్ధారణ కావాల్సి ఉందన్నారు. కాగా.. గడిచిన 24 గంటల్లో 24 మందికి పరీక్షలు చేయగా.. నలుగురికి కరోనా నిర్ధారణ జరిగింది. కైలాసపురం ప్రాంతానికి చెందిన 51 ఏళ్ల మహిళ ప్రభుత్వ ఊపిరితిత్తుల ఆస్పత్రిలో వివిధ అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతోంది. కరోనా లక్షణాల కనిపించడంతో ఆమెకు పరీక్షలు చేయగా.. కరోనా నిర్ధారణ అయింది. ఆమెకు వెంటిలేటర్ మీద చికిత్స అందిస్తున్నారు.

28న తపాలా అదాలత్

ఎంవీపీకాలనీ: తపాలా వినియోగదారుల సమస్యలు, ఫిర్యాదుల పరిష్కారానికి ఈ నెల 28న ఎంవీపీ కాలనీలోని రీజనల్ కార్యాలయంలో 112 తపాలా డాక్ అదాలత్ నిర్వహించనున్నారు. ఈ మేరకు పోస్టల్ రీజనల్ కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ కేవీడీ సాగర్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం తూర్పు గోదావరి జిల్లాలకు చెందిన తపాలా వినియోగదారులు వారి సమస్యలను ఈ నెల 27వ తేదీ లోపు ఎంవీపీ కాలనీలోని రీజనల్ కార్యాలయంలో అందజేయాలన్నారు.

అల్యూమినా లోడింగ్‌లో సరికొత్త రికార్డు

బీచ్‌రోడ్డు: విశాఖ పోర్టు చరిత్రలో అత్యధికంగా అల్యూమినా లోడింగ్ చేసి రికార్డు సృష్టించారు. ఈస్ట్ క్వే 6 వద్ద ఎంవీ ఫెయిత్ షిప్‌లో 8055 మెట్రిక్ టన్నుల కాల్సిన్డ్ అల్యూమినాను ఉత్కల్ అల్యూమి ఇంటర్నేషనల్ సంస్థ లోడింగ్ చేసింది. గతంలో 7,565 మెట్రిక్ టన్నుల లోడింగ్ రికార్డు ఉంది. ఈ సందర్భంగా పోర్టు ట్రాఫిక్ మేనేజర్ రత్నశేఖర్, సిబ్బందిని పోర్టు చైర్మన్ డాక్టర్ అంగముత్తు అభినందించారు.


ఎంవీ ఫెయిత్ షిప్‌లో అల్యూమినా లోడింగ్ చేస్తున్న సిబ్బంది

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రీజనల్ ఆఫీస్, డోర్ నెం.51-1-2/1, ఎమ్.ఆర్.ఓ. ఆఫీసు ఎదురుగా, పాత ఈనాడు జంక్షన్, సీతమ్మధార, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530013. ఫోన్ నెంబర్: 0891-2546710, మొబైల్ నెంబర్: 8527672972, ఇ-మెయిల్ ఐడి: cmcrldrovisakhapatnam@unionbankofindia.bank

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లో రూలు 8 (6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి తనఖా పెట్టిన / ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిచే లాంఛనంగా/భౌతికంగా స్వాధీనం చేసుకున్న దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ వివరించిన ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు రావల్సిన బకాయి దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు, వ్యయాలతో కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నదో అలాగే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" పద్ధతిలో తేది. 25-01-2024న విక్రయించబడుతుందని ముఖ్యంగా దిగువ వివరించిన ఋణగ్రహీత (లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు జారీచేస్తూ తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: 25-01-2024, మ॥ 12.00 గం.ల నుండి సా॥ 5.00 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 10 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)
ధరావత్తు సొమ్మును సమర్పించుటకు ఆఖరి తేది: 24.01.2024, సా॥ 4.00 గం.ల లోపు

తగరపువలస బ్రాంచ్ (14611), విశాఖపట్నం. ఫోన్: 08933-225159

1. ఋణగ్రహీత(లు)/హామీదారు(లు): 1. శ్రీమతి బండారు వరలక్ష్మి, డోర్‌నెం. 1-59-132/ఎ, వెలమపేట, చిట్టివలస, తగరపువలస, విశాఖపట్నం-531162, 2. శ్రీ బండారు మధుబాబు, డోర్ నెం. 1-59-132/ఎ, వెలమపేట, చిట్టివలస, తగరపువలస, విశాఖపట్నం-531162. 3. శ్రీ బండారు శ్రీధర్‌బాబు, డోర్ నెం. 1-59-132/ఎ, వెలమపేట, చిట్టివలస, తగరపువలస, విశాఖపట్నం-531162. బకాయి మొత్తం: రూ. 10,93,104.82 పై. (అక్షరాల పది లక్షల తొంబై మూడు వేల నూట నాలుగు రూపాయలు మరియు ఎనభై రెండు పైసలు మాత్రమే) + తేది. 06.08.2023 నుండి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
   అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు
   (భీమునిపట్నం ఎస్.ఆర్.ఓ., డాక్యుమెంట్ నెం.6599/2015, బండారు మధు బాబు పేరున గలదు) విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా, భీమునిపట్నం మండలం, భీమునిపట్నం మున్సిపాలిటీ పరిధి, చిట్టివలస గ్రామం, వెలమపేట, వార్డు నెం. 13, బ్లాక్ నెం. 69, సి.జె. మిల్స్ రోడ్డు దగ్గర, ఎస్.నెం. 34/1, అసెస్‌మెంట్ నెం. 1089007003, ఎలక్ట్రికల్ సర్వీస్ కనెక్షన్ నెం. 2858 & 7822, ఇంటి.డి.నెం. 4-59-137, మొత్తం 116 చ॥గ॥ లేదా 97.44 చ॥మీ॥ స్థలంలో 77.32 చ॥గ॥ స్థలం మరియు అందులోని 1వ అంతస్థు 935 చ॥అ॥, 2వ అంతస్థు 170 చ॥అ॥ గల ఆర్‌సిసి శ్లాబ్ డాబా ఇల్లు. మొత్తం ఆస్తికి హద్దులు: తూర్పు: బీల రమేష్ యొక్క ఖాళీ జాగా, దక్షిణం: 2 అ॥ రస్తా, పడమర: 3 అ॥ రస్తా మరియు 1వ అంతస్థుకి వెళ్ళే మెట్లు, ఉత్తరం: సి.జె. మిల్స్‌కు వెళ్ళే రోడ్డు.
   రిజర్వు ధర: రూ. 15,00,000/- ధరావత్తు: రూ. 1,50,000/- బిడ్ పెంపుదల: రూ. 15,000/-

షీలానగర్ బ్రాంచ్ (15471), విశాఖపట్నం. ఫోన్: 0891-2546822

2. ఋణగ్రహీత(లు)/హామీదారు(లు): 1. శ్రీమతి కత్తి అన్నపూర్ణ సత్య రామ సుజాత, డి.నెం. 1-2-190, అక్కిరెడ్డిపాలెం, హనుమాన్ గుడి దగ్గర, గాజువాక-530012, 2. శ్రీ మేడిశెట్టి మురళీ కృష్ణ, తండ్రి: మేడిశెట్టి పైడికొండ, డి.నెం. 1-3-79/1, అక్కిరెడ్డిపాలెం, బిహెచ్‌పివి పోస్టు, 65వ వార్డు, గాజువాక-530012, 3. పావడ సోము నాయుడు, తండ్రి: అప్పారావు, డి.నెం. 30-96-15, రత్నగిరి ఆర్ హెచ్ కాలనీ, దుర్గవానిపాలెం-530046.
   బకాయి మొత్తం: రూ. 18,07,578.52 పై. (అక్షరాల పద్దెనిమిది లక్షల ఏడు వేల ఐదు వందల డెబ్బై ఎనిమిది రూపాయలు మరియు యాభై రెండు పైసలు) + తేది. 29.07.2023 నుండి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు.
   అమ్మకానికి పెట్టిన సెక్యూర్డ్ స్థిరాస్తి వివరములు
   (గాజువాక జాయింట్ ఎస్ఆర్ఓ., డాక్యుమెంట్ నెం. 2020/2019 ప్రకారం శ్రీమతి కత్తి అన్నపూర్ణ సత్య రామ సుజాత పేరునగల ఆస్తి). గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, విశాఖపట్నం రిజిస్ట్రేషన్ జిల్లా, గాజువాక రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, అక్కిరెడ్డిపాలెం గ్రామం, డి.నెం.1-2-90, పాత అసెస్‌మెంట్ నెం.1088029100, కొత్త అసెస్‌మెంట్ నెం.1086386387, వాటర్ ట్యాప్స్ అసెస్‌మెంట్ నెం.1099651326, కరెంట్ మీటర్ సర్వీస్ కనెక్షన్ నెం.03726.001070, ఎస్.నెం. 619 నందు మొత్తం 118 చ॥గ॥ స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు 59 చ.గ.లు వాటాతో 866 చ॥అ॥ ప్లింత్ ఏరియా కలిగిన 1వ అంతస్థు ఆర్‌సిసి శ్లాబ్ ఇల్లు. హద్దులు: తూర్పు: పి. అబ్బాయి ఏసిసి షీట్ ఇల్లు – 50.33 అ॥, దక్షిణం: ఇతరుల స్థలం – 21 అ॥, పడమర: కె. మోహన్ రావు ఆర్‌సిసి ఇల్లు – 50.33 అ॥, ఉత్తరం: 12 అ॥ వెడల్పు రోడ్డు –21 అ॥.
   రిజర్వు ధర: రూ. 19,00,000/- ధరావత్తు: రూ. 1,90,000/- బిడ్ పెంపుదల: రూ. 19,000/-

బ్యాంకుకు తెలిసినంతవరకు ఆస్తిపై ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు.
1) ఆన్‌లైన్ ఇ-వేలం వెబ్‌పోర్టల్ / వెబ్‌సైట్ www.mstcecommerce ద్వారా నిర్వహించబడును.
2) రిజిస్ట్రేషన్ మరియు లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు మరియు అమ్మకం నియమ నిబంధనల కొరకు https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp దర్శించండి మరియు బయ్యర్ గైడ్ ఫర్ లాగిన్ & రిజిస్ట్రేషన్ దయచేసి క్లిక్ చేయండి.
3) ఇ-వేలం అమ్మకం యొక్క నియమ నిబంధనల కొరకు బ్యాంకు వారి వెబ్‌సైట్: www.unionbankofindia.co.in లో లభిస్తాయి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లో రూలు 8 (6) / రూల్ 9(1) / రూల్ 6(2) క్రింద చట్టబద్ధ 30 రోజుల అమ్మకం ప్రకటన పైన తెలిపిన తేదీన ఇ-వేలం అమ్మకం నిర్వహించడం గురించి సదరు లోన్ యొక్క ఋణగ్రహీత/లు మరియు హామీదారు/లకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8 (6)/ రూల్ 9(1) / రూల్ 6(2) క్రింద ప్రకటనగా కూడా ఇది పరిగణించబడును.

తేది : 15.12.2023, స్థలం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

IN THE HONOURABLE COURT OF THE V ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM

O.S. No. 44 / 2023

BETWEEN:
Canara Bank, M.V.P Branch, Visakhapatnam. ..Plaintiff
AND:
Seera Venkata Hari ..Defendant
To the Defendant:
Seera Venkata Hari, S/o. S. Raghava Dasu, Hindu, age about 42 years, R/o D.No. 18-130, Chandra Nagar, Gopalapalnam, Visakhapatnam-530027.
....Respondent/Defendant

SUMMONS

Take notice that the above plaintiff has filed the above suit against you before the Honourable V Additional Junior Civil Judge, Visakhapatnam for recovery of amount basing upon loan agreement and the Honourable court was pleased to order issuance of notice to you by way substituted service of summons i.e., paper publication as you have intentionally avoided service of notice.

You are all hereby summoned to appear before the above mentioned court on **08-01-2024 at 10:30 A.M.** in person or through an advocate in the above case or else the matter will be heard and determined in your absence.

"By Order of the court."
K.CH. Ramakrishna, Advocate, M.I.G-I, Plot-84, Sector-3, MVP Colony, Visakhapatnam-530017

బ్లూ ఎకానమీ పాలసీ రద్దుకు డిమాండ్


మాట్లాడుతున్న సత్యనారాయణమూర్తి

సీతంపేట: మత్స్యకారుల జీవనోపాధికి నష్టం చేకూర్చే బ్లూ ఎకానమీ పాలసీని వెనక్కి తీసుకోవాలని మత్స్యకార కార్మిక సమాఖ్య అధ్యక్షుడు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణమూర్తి డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర 2వ మహాసభ శనివారం ఆర్.రంగనాథ్ అధ్యక్షతన పౌరగ్రంథాలయంలో జరిగింది. ఈ సందర్భంగా సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ సముద్రాన్నే నమ్ముకుని జీవిస్తున్న మత్స్యకార కుటుంబాల జీవనోపాధి నేడు ప్రమాదంలో పడిందన్నారు. సముద్రతీర ప్రాంతాలను బడా కార్పొరేట్ శక్తులకు అప్పగించేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్తగా బ్లూ ఎకానమీ పాలసీ తెచ్చిందన్నారు. సముద్ర జలాల పరిరక్షణ, పర్యావరణం, మత్స్యకారుల రక్షణకు సంబంధించిన అంశాలేవీ పట్టించుకోకుండా.. సముద్ర సంపదలను స్వదేశీ, విదేశీ కార్పొరేట్‌లకు అప్పగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులు సముద్ర సంపదను ఆర్థిక వనరుగా చూడకుండా.. సామాజిక, సాంస్కృతిక, పర్యావరణ కోణంలో చూడాలన్నారు. రాష్ట్ర మత్స్యకార నాయకులు చిన్నరాజగోపాల్, నాగభూషణం, లక్ష్మణరావు, కె.పార్వతి, బి.సిహెచ్.మసేన్, వాసుపల్లి నల్లనయ్య, అచ్యుతరావు, ఎం.పైడిరాజు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా నెయ్యల నాగభూషణరావు, ఉపాధ్యక్షులుగా కె.రంగనాథ్, చీకటి నరసింహమూర్తి, ఆలపాటి ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా పి.నాగాంజనేయులు, కార్యదర్శులుగా చిన్ని రాజగోపాల్, తాడి పైడయ్య, కె.రాజవర్మ, కోశాధికారిగా రాజశేఖర్ ఎన్నికయ్యారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రీజనల్ ఆఫీస్, హెచ్. నెం.8, సింహ ద్వారం ఆర్క్ దగ్గర, వెంకటాపురం, శ్రీకాకుళం జిల్లా. ఫోన్ : 08942-270919

ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తుల అమ్మకం కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో రూల్ 8(6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా యావన్మంది ప్రజానీకమునకు ఋణగ్రహీత/లు మరియు హామీదారు/లు తెలియజేయునది ఏమనగా ఈ క్రింద తెలియజేయబడిన స్థిరాస్తులు బ్యాంకునకు తనఖా వుంచి పొందిన ఋణము తిరిగి చెల్లించుటలో విఫలమైనందున యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకున్నారు. సదరు ఆస్తులను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారి వారు బకాయి సొమ్మును ఋణగ్రహీత/లు మరియు హామీదారు/లు నుండి తిరిగి రాబట్టుకునేందుకు సదరు ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అలాగే" "అక్కడ ఏమి ఉన్నది అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" అనే పద్ధతిపై దిగువ తెలిపిన బకాయి సొమ్ములను మరియు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలను రాబట్టుకొనుటకు ఋణదాత అయిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు తేది.11.01.2024 న సదరు ఆస్తులను ఇ-వేలం ద్వారా అమ్మకం చేయుదురని తెలియజేస్తూ ఈ నోటీసు జారీ చేయబడినది.

1) కాశీబుగ్గ బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా — ఫోన్ నెం.08945-241012

ఋణగ్రహీతలు : 1) మెస్సర్స్ గణేష్ క్యాష్యూ ఇండస్ట్రీస్, ప్రొప్రయిటర్ : శ్రీ మద్దిల చిన్నయ్య, తండ్రి. కామయ్య (లేటు), సర్వే నెం.65, కొత్త వీధి, రెయ్యపాడు గ్రామం, వజ్రపుకొత్తూరు మండలం, శ్రీకాకుళంజిల్లా-532218. 2) శ్రీ మద్దిల చిన్నయ్య, తండ్రి. కామయ్య (లేటు), సర్వే నెం.65, కొత్త వీధి, రెయ్యపాడు గ్రామం, వజ్రపుకొత్తూరు మండలం, శ్రీకాకుళంజిల్లా-532218. 3) శ్రీమతి మద్దిల పార్వతి, భర్త. మద్దిల చిన్నయ్య, కొత్త వీధి, రెయ్యపాడు గ్రామం, వజ్రపుకొత్తూరు మండలం, శ్రీకాకుళంజిల్లా-532218. 4) శ్రీ మద్దిల సీతారామ్, తండ్రి. మద్దిల చిన్నయ్య, కొత్త వీధి, రెయ్యపాడు గ్రామం, వజ్రపుకొత్తూరు మండలం, శ్రీకాకుళంజిల్లా-532218. 5) శ్రీ మద్దిల వినోద్ కుమార్, తండ్రి. మద్దిల చిన్నయ్య, కొత్త వీధి, రెయ్యపాడు గ్రామం, వజ్రపుకొత్తూరు మండలం, శ్రీకాకుళం జిల్లా-532218. 6) శ్రీమతి మద్దిల ధనలక్ష్మి, తండ్రి. మద్దిల చిన్నయ్య, కొత్త వీధి, రెయ్యపాడు గ్రామం, వజ్రపుకొత్తూరు మండలం, శ్రీకాకుళంజిల్లా-532218.
బకాయి మొత్తం : తేది.30.11.2023 నాటికి రూ.3,19,33,672.06 పై (అక్షరాల మూడు కోట్ల పంతొమ్మిది లక్షల ముప్పై మూడు వేల ఆరు వందల డెబ్బై రెండు రూపాయల ఆరు పైసలు మాత్రమే) తదుపరి వడ్డీ, కాస్ట్స్ & ఖర్చులతో సహా కలిపి చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు : విశాఖపట్నం జిల్లా, జి.వి.ఎమ్.సి. ఎన్.ఎ.డి జంక్షన్ దగ్గర, బుచ్చిరాజుపాలెం గ్రామం, గాంధీ నగర్, అప్పయమ్మ టవర్స్, డోర్ నెం.58-28-1/44, సర్వే నెం.36/4 వద్ద గల 950 చ॥అ॥లు (24 చ॥గ॥లు - అవిభాజ్యమైన వాటాతో గల భూమి) విస్తీర్ణంతో గల గ్రౌండ్ ఫ్లోర్‌లోని జి1 నివాసయోగ్యమైన ఫ్లాట్ శ్రీ మద్దిల చిన్నయ్య, తండ్రి. లేటు కామయ్య గారికి చెందినది. హద్దులు : తూర్పు : ఎన్. పైడిరాజు యొక్క ఇల్లు, పడమర : 30 అ॥ల రోడ్డు, ఉత్తరం : కామన్ పార్కింగ్ ఏరియా, దక్షిణం : 10 అ॥ల రోడ్డు.
రిజర్వు ధర : రూ.26,94,000/- ధరావత్తు : రూ.2,70,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.30,000/-

2) పార్వతీపురం బ్రాంచ్, శ్రీకాకుళం జిల్లా — ఫోన్ నెం.08963-221031

ఋణగ్రహీతలు : 1) మెస్సర్స్ ఎమ్ జి ఆర్ మోడర్న్ రైస్ మిల్స్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు మేనేజింగ్ పార్ట్‌నర్ శ్రీమతి మచ్చ త్రివేణి, భర్త. సత్యనారాయణ, నివాస డోర్ నెం.15-3-61/1, ఫ్లాట్ నెం.102, "ఎల్ బి టవర్స్", బ్లాక్ నెం.4, టి.ఎస్.నెం.126-122, సెంచరీ క్లబ్ ఎదురుగా, మహారాణిపేట, విశాఖపట్నం సిటీ, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, విశాఖపట్నం జిల్లా-530002, ఆం.ప్ర. 2) శ్రీమతి మచ్చ త్రివేణి, భర్త. సత్యనారాయణ, నివాస డోర్ నెం.15-3-61/1, ఫ్లాట్ నెం.102, "ఎల్ బి టవర్స్", బ్లాక్ నెం.4, టి.ఎస్.నెం.126-122, సెంచరీ క్లబ్ ఎదురుగా, మహారాణిపేట, విశాఖపట్నం సిటీ, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, విశాఖపట్నం జిల్లా-530002, ఆం.ప్ర. 3) శ్రీ కోరాడ మధుసూదనరావు, తండ్రి. లేటు సుబ్బారావు, నివాసం నెయ్యల వీధి, పార్వతీపురం గ్రామం, పార్వతీపురం మున్సిపాలిటీ, పార్వతీపురం మన్యం జిల్లా-535501, ఆం.ప్ర. 4) శ్రీ మచ్చ సత్యనారాయణ, తండ్రి. లేటు మచ్చ వెంకట నాయుడు, నివాస డోర్ నెం. 15-3-61/1, ఫ్లాట్ నెం.102, "ఎల్ బి టవర్స్", బ్లాక్ నెం.4, టి.ఎస్.నెం.126-122, సెంచరీ క్లబ్ ఎదురుగా, మహారాణిపేట, విశాఖపట్నం సిటీ, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, విశాఖపట్నం జిల్లా-530002, ఆం.ప్ర.
బకాయి మొత్తం : తేది.30.11.2023 నాటికి రూ.55,10,040.81 పై (అక్షరాల యాభై ఐదు లక్షల పది వేల నలభై రూపాయల ఎనభై ఒక్క పైసలు మాత్రమే) మరియు నాన్-ఫండెడ్ లిమిట్ (రూ.50.00 లక్షలు (అక్షరాల యాభై లక్షల రూపాయలు మాత్రమే) ఆకస్మిక బాధ్యత), (తేది నాటికి బ్యాంక్ గ్యారంటీ పై డెబిట్ బాధ్యత లేదు) తదుపరి వడ్డీ, కాస్ట్స్ & ఖర్చులతో సహా కలిపి చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు : విశాఖపట్నం, మహారాణిపేట, సెంచరీ క్లబ్ ఎదురుగా, అసెస్‌మెంట్ నెం.29999618, టి.ఎస్.నెం. 126-122, బ్లాక్ నెం.4, వార్డు నెం.20, ఎల్ బి టవర్స్, గ్రౌండ్ ఫ్లోర్, ఫ్లాట్ నెం.2, డోర్ నెం.15-3-61/1 వద్ద గల మొత్తం విస్తీర్ణం 1010 చ॥గ॥లు యొక్క భాగంలోని 35 చ॥గ॥లు లేదా 29.26 చ॥మీ॥లు అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో గల స్థలం నందు 1150 చ॥అ॥లు విస్తీర్ణంతో గల సమాన నిష్పత్తిలో తనఖా ఉంచబడిన నివాసయోగ్యమైన ఫ్లాట్ శ్రీ మచ్చ సత్యనారాయణ, తండ్రి. వెంకట నాయుడు గారికి చెందినది. స్థలం యొక్క హద్దులు : తూర్పు : నెం.15-3-28 తో గల బీచ్ అపార్ట్‌మెంట్, దక్షిణం : ఎమ్. వెంకటరావు నాయుడు యొక్క ఖాళీ స్థలం, పడమర : నెం.15-3-30 తో గల బీచ్ గార్డెన్ అపార్ట్‌మెంట్స్, ఉత్తరం : 60 అ॥ల వెడల్పు గల మున్సిపల్ కార్పొరేషన్ మరియు ప్రసిద్ధి చెందిన సెంచరీ క్లబ్ రోడ్డు. ఫ్లాట్ యొక్క హద్దులు : తూర్పు : బీచ్ అపార్ట్‌మెంట్స్, దక్షిణం : ఫ్లాట్ నెం.3, పడమర : బీచ్ గార్డెన్ అపార్ట్‌మెంట్, ఉత్తరం : ఫ్లాట్ నెం.1.
రిజర్వు ధర : రూ.69,87,000/- ధరావత్తు : రూ.7,00,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.70,000/-

బ్యాంకు వారికి తెలిసిన తాకట్టు ఋణభారములు : లేవు

ఇ-వేలం తేది మరియు సమయం : 11-01-2024, మ॥ 12.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ వరకు
(బిడ్ పెంపుదల మొత్తం రూ.90,000/- వేలము పూర్తి అగు వరకు 10 నిముషముల చొప్పున సమయం పొడిగించబడును)

ఆస్తుల విక్రయమునకు సంబంధించిన పూర్తి నియమములు మరియు నిబంధనల కొరకు, దయచేసి https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp మరియు వెబ్‌సైట్ www.unionbankofindia.co.in నందు చూడగలరు.

తేది : 22.12.2023
స్థలం : శ్రీకాకుళం
సం/- అధీకృత అధికారి & చీఫ్ మేనేజర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, రీజనల్ ఆఫీస్, శ్రీకాకుళం

సండే క్లాసిఫైడ్స్ సాక్షి

Automobiles

VEHICLE FOR SALE
■ 14 Tyres తారు ట్యాంకర్స్ ఉన్నవి ఉన్నట్లుగా అమ్మబడును. కావలసిన వారు డైరెక్ట్‌గా వచ్చి చూసుకోగలరు. TATA-2 No's, Mahindra-2No's, Eicher-7 No's. ✆ 8142668666, 9000122411. [B-190899]

Education

■ డైరెక్ట్ 10th, One Sitting Inter, B.A, Degree, PG, BBA, BCA, MBA, MCA, Diploma, B.Tech, M.Tech, D.Pharma, B.Pharma, B.SC (Arg), B.SC (Nursing), BEd, BL, Ph.D Eligible for All Govt Jobs, Furthier Studies and Abroad. Ph: 83417 74299 [V- 796960]

ADMISSIONS
■ M.Com, M.A English, Spot / M.Q Admissions Last Date: 29/12/2023. Ladies no Tution Fee, Gents 5,000/- PLNM Degree College, Opp: ANU, Gnt. 9177408565 [G-781740]

HOME TUITIONS
■ S.S.Home Tuitions LKG-PG, SSC / CBSE / ICSE, INTER (IIT/ NEET / EAMCET, +1, +2), Dip & B.Tech (All Bran) Want M/F. Ph : 77998 85853, 83093 58985 [V- 5285]

TUITIONS
■ Inter (All Subjects) Eamcet, BE, B.Tech, Polytechnic, BSC, MCA, Spoken English / Hindi / Computers CC++, Java Python, Dwarakanagar. Cont : 93470 46459 [V- 3971]

Goods

SECOND SALE
■ రెస్టారెంట్ సామానాలు అన్నీ ఉన్నాయి. ఇండియర్ లైట్స్ ఫ్రైమ్స్, 38 గేజ్ స్టెయిన్‌లెస్ స్టీల్ స్టౌస్ 3-2, ఆటో కంట్రోల్ ఫ్రిజ్ -1, డి.ఫ్రిజ్, ఏసీలు -2, బోర్డ్-2, పట్నిస్ సింగిల్ టేబుల్ సెట్-22. 40 లక్షల విలువైన సామానాలు 15 లక్షలకే ఇచ్చేస్తున్నాం. ఫోన్: 63049 48725 [V- 797400]

Real Estate

COMMERCIAL SPACE FOR SALE
■ Commercial Show Room 2 Floor Building E/F 316 Sq.Yds 40' Road Good Price Immediately Reg. at Suryabagh. Ph : 79958 81655 [V-874]

FLAT FOR SALE
❖ 2 BHK FLATS, 750 Sft, @ Seethammadhara, Ambedkar Nagar
❖ 3 BHK FLATS, 1500 Sft, @ Pedda Rushikonda
East / West Facing available
aminities : Car Parking, Lift
Siva Sai Constructions & Developers
83281 37314, 90102 14783

VILLAS FOR SALE
2 & 3 BHK Duplex Villa for Sale in Villas Project at ANAKAPALLI
45&55 Lakhs Including GST
98480 39898
70138 77535

FLATS FOR SALE
Gated Community, 2 BHK, 1225 Sft. & 1110 Sft., NEW FLATS, Vaisakhi Skyline, Yandada, Vizag with ATTRACTIVE PRICE
8184815118
8520957200

FLATS FOR SALES
3BHK - 1905 Sft.
(East & West Facing)
LUXURIOUS FLATS
Sri Surya Teja Elite, Saipriya Gardens , Madhurawada
Handover in 4 Months
94403 16936, 95535 98012

BUILDING FOR SALE
SIX PORTION BUILDING FOR SALE
260 SQ YDS
BAPUJINAGAR, 104 AREA
88866 55031, 88866 55021

FLAT FOR SALE
■ 2 BHK 1000 sft. Flat North Facing, Near to NH-16, Sakethapuram, Near Kakaninagar, NAD Junction. 2 Wheeler Parking, Ph: 94946 66990 [V- 2303]

■ 1600 Sft New 3 Bed Room Flat North Facing Lift Carparking at Lawsons bay Colony, Vizag. Ph : 99492 92699 [V-5284]

■ 1200 Sft North & East Facing Opp : Rythu Bazar Seethammadhara Vizag Flat For Sale. Cont : 73869 33339, 98483 11119 [V-2934]

■ కూర్మన్నపాలెం జంక్షన్ దగ్గరగా ఉన్న వైజాగ్ ప్రొఫైల్ అపార్టుమెంట్ నందు 1535 చ॥అ॥ గల ఫ్లాట్ నెం.101 కనీసపు ధర రూ.55,26,000/-గా నిర్ణయించబడి బ్యాంకు వేలము నందు అమ్మబడును. ఫోన్: 98496 36969 [V-2222]

■ వడ్లపూడి, లక్ష్మీపురము కాలనీ నందు 107 చ॥గ॥లలో గల ప్లాటు నెం.1088 గల నివాస భవనము యొక్క కనీసపు ధర 39,45,000/-గా నిర్ణయించి వేలము నందు అమ్మబడును. ఫోన్: 98496 36969 [V-2222]

■ Sujatha Nagar, 2BHK, Flat For Sale, 41 Lakhs, 1125 Sft. Flat, Car Parking, Lift, Ceiling, Wood Work, Generator Available. Ph: 8019478868. [V- 11469]

■ గాజువాక 18 కి.మీ. దేవిపాత్రునిపాలెం దగ్గరలో పంచాయతీ ప్లాట్స్ రూ.2800/-, వుడా ప్లాట్స్ రూ.4500/-, ఫార్మా లాండ్స్ Sqyd రూ.1500/-. రెసిడెన్షియల్ ఏరియా GVMC లిమిట్స్‌లో కలవు. ఫోన్: 91542 33332, 91336 22282 [V-791075]

■ 2BHK 1090 & 1065 Sft. @ Kurmannapalem VUDA Phase-II, Park Facing Flats for Sale. Cont : 98482 67945, 94370 70145 [V- 5971]

■ 2BHK, 760Sft, E/F, 1st Floor, 2Wheeler Parking, with cupboards, 13yrs old, Near NH-5, Laxminagar, Marripalem, Rs.36Lakhs. 9296253753 [G-8082]

■ 1065 Sft, 1125 Sft 2BHK P.M pelour Last bus stop, 1495 Sft Gayatri College, back gate. 94401 29192, 99087 18999. [C-1263664]

INDUSTRIAL SHED
■ For Sale. Land Measuring 1550 Sq. Yds & Industrial Sheds with 74 HP Power in Industrial Estate, Visakhapatnam - 530007. Ph: 9505599910 [H-1018]

HOUSE FOR SALE
■ House for sale Nallapadu Housing board colony, high no: 111, 316 yards west face, Contact: 94402 47076 [C-777283]

LAND FOR SALE & DEVELOPMENT
■ గజపతినగరంలో NH-43కి హైవేకు 100 మీటర్ల దూరంలో 71 సెంట్లు ఇండ్ల స్థలం అమ్మకంనకు కలదు. లేదా డెవలప్‌మెంట్‌కి ఇవ్వబడును.సంప్ర : 83176 43885 [V- 797075]

PLOT FOR SALE
■ NH-16 ఆనందపురం నుండి పెందుర్తి హైవే రోడ్‌లో శొంఠ్యాం దగ్గరలో VUDA అప్రూవ్డ్ 6 లైన్స్ హైవేకి 2వ బిట్‌లో 250 చ॥గ॥ & 150 చ॥గ॥ అమ్మకం. ఫోన్: 99895 91877, 94934 31577 [V- 797074]

■ VUDA 269 Sqyds (39x62) W/F 50 Feet Road 330 Sqyds (43.6x70) WN/F 60 F & 100 F. Rd. 165 Sqyds (43.6 x 35) 178 Sqyds (30x54) S/F Vepagunta to Gosala Near BRTS 200 'F' Road Facing. SIMHAPURI Layout. Cont : 83094 94629, 98851 80930 [V-2933]

■ అచ్యుతాపురం - యలమంచిలి హైవేకి అతి దగ్గరలో అయ్యప్పస్వామి ఆలయం ఎదురురోడ్‌లో Opel Pride Park (VUDA అప్రూవ్డ్) వెంచర్‌నందు S/F 250+250 చ॥గ॥ స్థలం అమ్మకం. ఫోన్: 98483 89414 [V- 2289]

■ క్రిస్మస్, న్యూ ఇయర్ & సంక్రాంతి సందర్భంగా ఆనందపురం, విజయనగరంలో రెడీ టు కన్‌స్ట్రక్షన్ సైట్ కొనుగోలుపై రూ.1 లక్ష విలువైన ఎలక్ట్రికల్ బైక్ ఫ్రీ లేదా రూ. 1 లక్ష క్యాష్ ఇవ్వబడును. సంప్ర : 73308 11149 [V-2939]

■ For Sale : 361 Sq yards Plot at Dharmapuri Venkateshwara Nagar Layout Plot No:15 Vizianagaram. Cont : 94938 87644, 94904 59019 [V- 2307]

PROPERTY FOR SALE
DABAGARDENS
Main Road, 492 Sq.yds N/F Commercial Building for Sale in Low Price.
MADHURAWADA
133 Sq.yd VUDA Plot Near Ayodhya Nagar For Sale
Direct Parties Only
✆ 90636 48400

PLOT FOR SALE
AUTO NAGAR "B" BLOCK C-12,
1473 SqYards
Covered with 1875 ACC shed.
Contact : 88866 55031, 88866 55021

PLOT FOR SALE
236 SQ YDS
Green Gardens, Punjab Hotel.
88866 55031
88866 55021

■ భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకి దగ్గర్లో హైవే దగ్గర్లో ఇల్లు మరియు గెస్ట్ హౌస్ కట్టుటకు వీలుగా 80 ఫీట్ రోడ్డును ఆనుకొని కమర్షియల్ ప్లాట్లు కలవు. చ॥గ॥ 6,999/- మాత్రమే. ఫోన్: 90307 23499 [V-681]

■ 167 Sq.Yards LIG Plot South Facing in Madhavadhara VUDA Layout for sale. Ph : 99490 29615, 99086 32413 [V- 797016]

■ లంకెలపాలెం కమర్షియల్ సైట్ 455 గజాలు ఫ్లైఓవర్ బ్రిడ్జి ప్రక్కన సూటబుల్ ఫర్ లాడ్జి బ్యాంక్ & డిపార్ట్‌మెంట్ స్టోర్స్ గజం : 31,000/-. సంప్ర : 81213 99496 [V- 2888]

RENT
■ కమర్షియల్ అద్దెకు 60ft రోడ్, 2 షట్టర్లు, 1200sft, దువ్వాడ బ్రిడ్జి వద్ద, స్టోర్స్/బొటిక్/క్లినిక్/ఆఫీస్/గోడౌన్‌కు అనువైనది. సంప్ర: 9177060061 [C-777269]

TO-LET
■ To - Let : 40 x20 Commercial Space 1st Floor For Rent at Dabagardens Besides Nellore Mess. Cont : 93816 54523, 83282 32514 [V-796962]

■ To - Let : 2 BHK Santha Residency 53-41-49/4, H.B Colony Near Seethammadhara. Ph : 94949 29034, 93931 03485 [V-797041]

■ To Let : 830 sft, First Floor 2 Flats, Plot No-17 at Vinayanagar Layout, Ambativalasa, Vizianagaram. Cont : 91777 55351 [V- 11781]

■ పెందుర్తి జంక్షన్, ఆనందపురం రోడ్డులో మంచి రన్నింగ్‌లో ఉన్న టిఫిన్ సెంటర్ అద్దెకు కలదు మరియు గోడౌన్, సిమెంట్, టైల్స్ వేరే ఇతర వ్యాపారములకు షాపులు అద్దెకు కలవు. ఫోన్ : 91004 36676 [V- 797066]

TO-LET
R.K. Beach 3BHK, 1400Sft. E/F Sea View, Furnished, 2nd Floor, Corner Flat
95730 89300

TO-LET COMMERCIAL
■ 600 Sft. 4th Floor, Lift, Commercial Space (Office) for Rent beside Krishna College MADDILAPALEM, Visakhapatnam. Ph: 94401 22678. [V- 2318]

Services

■ Phoenix Crew Agency వంట, ఇంటి పని, వృద్ధులకు, పేషంట్స్‌ను చిన్న పిల్లలను, 24 గం॥ చూసుకోవడానికి మీ ఇంటి వద్దకే కేర్ టేకర్స్‌ని పంపబడును. ఫోన్ : 80197 85562 [V-796963]

BUSINESS OFFER
■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్‌పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. 9310515624, 8800496710 [H-42904]

GOLD LOANS
■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 11342]

HOMOEPATHY
■ Astrohomoeopathy.in Fertility n Geriartics Speciality Kirilian aura Photography. Consultation by Appointment. Ph : 80193 23239 [V- 1778]

OLD AGE HOME
■ Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్ : 87904 49799, 90103 92178 [V- 797101]

■ వృద్ధులకు మంచాన ఉన్నవారికి & రిటైర్డైన వృద్ధులకు ఆహ్లాదకర వాతావరణంలో తక్కువ రేటుకే షేరింగ్ రూము, డాక్టర్, నర్స్ 24 గం॥ మీ ఇంటివద్దకే సేవలు @ పంజాబ్ హోటల్ జం॥ హైవే ప్రక్కన. ఫోన్ : 63046 41223 [V- 679]

CHANGE OF NAME
I, MANAPURAM SRINIVASA RAO S/o MANAPURAM HANUMANTHARAO, Resident for D.No. 1-180, Flat No :502, Srinivasa Enclave, Susarla Colony, Baji Jn, Visakhapatnam - 530027. have changed My name from MANAPURAM SREENIVASARAO (Old Name) to MANAPURAM SRINIVASA RAO (New Name), hence after all my documents and correspondence will continue with my New Name MANAPURAM SRINIVASA RAO

CHANGE OF NAME
I, undersigned PEDAGADA HEMA LATHA (old name), W/o. VANAPALLI PARDHASARADHI, D.No. 6-66-10/4, Sramikanagar, Chinagantyada, Old Gajuwaka, Visakhapatnam - 530 026, Andhra Pradesh, changing my name from PEDAGADA HEMA LATHA (old name) to VANAPALLI HEMA LATHA (new name). henceforth I am being called as VANAPALLI HEMA LATHA (new name) for all purposes.

MARRIAGE SERVICE
■ కాపు, తెలగ, తూర్పుకాపు, నాయుడులులకు పెళ్ళి సంబంధాలు చూపబడును. కాపు మ్యారేజ్ బ్యూరో రిజిస్ట్రేషన్ ఫీజ్ - 500/- ఈ ఫోన్ నెంబర్స్‌కి సంప్ర : 82973 76762, 70132 05117 [V- 797040]

SEPTIC TANK CLEAN
■ బాలాజీ GVMC సెప్టిక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎటువంటి దుర్వాసన లేకుండా అతి తక్కువ ఖర్చుతో 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 90009 29977, 90009 27171 [V-2316]

Wanted

■ మా బ్యాంకింగ్ రిటైల్ Assetలో పనిచేయుటకు డాక్యుమెంట్స్ కలెక్షన్ మేనేజర్స్-20, టెలీకాలర్స్ -30, ప్రాసెసింగ్ మేనేజర్స్-20, బ్రాంచ్ మేనేజర్స్-5, రిక్రూట్మెంట్ మేనేజర్స్, రిసెప్షనిస్ట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డ్రైవర్స్ Below Age 23 Years (M/F) కావలెను. జీతం : 20k to 30k. భోజన వసతులు కల్పించబడును. ఫోన్ : 93914 51082 [V- 797029]

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926. [M-1167562]

■ Join as LIC Agent అదనపు ఆదాయం కోసం ఆలోచిస్తే పని జరగదు. ప్రభుత్వరంగ సంస్థ LICలో ఏజెన్సీ తీసుకోండి. 30 సంవత్సరాల అనుభవంతో చెబుతున్నా.. మీ ఆదాయానికి నేను గ్యారంటీ. బొమ్మిడి సత్యనారాయణ : 98480 17499 [V-2288]

■ విశాఖపట్నం నందు లాడ్జి & రెస్టారెంట్‌లో పనిచేయుటకు రిసెప్షనిస్ట్, క్యాషియర్, బెల్ బాయ్స్, వెయిటర్స్ కావలెను. సంప్ర : 92462 34599 [V-2930]

PASSPORT MISSING
I, RANGALA TRI LAKSHMI, D/o. R. PYDIAH, Residing at D.No.7-22-49, Dasimikonda Colony, Panthulugarimeda, Old Gajuwaka, Visakhapatnam-530026, (AP). I lost my passport No: (S9271449) on 11-12-2023, while I was travelling on Gajuwaka to Duvvada in Auto. If any body find it, please Contact : 9949620712

CHANGE OF NAME
I, DUKKA MADHAVI LATHA, W/o. D. RAJESH KUMAR REDDY, Resident at D.No.9-11-8/10 (3), 2nd Floor, opp. Siavji park, Prasanth Nagar, Doctors Colony, Sivajipalem, Lawsons Bay Colony Post, Visakhapatnam-530017, (AP). have changed My name from DUKKA MADHAVI LATA (Old Name) to DUKKA MADHAVI LATHA (New Name), hence after all my documents and correspondence will continue with my New Name DUKKA MADHAVI LATHA for all purposes

■ మా కంపెనీలో వర్క్ చేయుటకు ఎలక్ట్రీషియన్స్ & Ac Split మెకానిక్స్ కావలెను. వయస్సుతో సంబంధం లేదు. సంప్ర : 83283 75164 [V- 797092]

■ Wanted Teachers to Teach English for the Classes 9th & 10th and Social for Classes 5th & 6th. Cont : 96665 55599 [V- 2315]

■ A Reputed hydraulic industry requires for Vizag office. 1) Accountant - 3/4 yrs. Exp. (M/F) Tally, GST Cash book etc Knowledge. 2) Sale Engineer - 2/3 yrs. Exp. in industrial segment. 3) Resident Sales Engineers -3/4 yrs. exp. in industrial segment. located: Nellore / Kadapa. Please Apply with confidence to rgfluidvizag@gamil.com & can send your CV's to Whatsapp: 98480 12094. [V- 776863]

■ Work From Home to Earn No Need Experience No Fee, No Target, Free Training Class Also Plz Cont : 72860 41784 [V-797026]

■ వైజాగ్‌లో గల ప్రముఖ షాపింగ్‌మాల్స్‌లో పనిచేయుటకు 19-35 వయస్సు గల యువకులు కావలెను. జీతం : 10,000/- టూ 14,000/- + ఫుడ్, రూమ్, ట్రాన్స్‌పోర్ట్ సదుపాయం కలదు. ఫోన్ : 97046 37370, 99499 04532. ఫీజు లేదు. [V-26460]

■ ఉద్యోగ అవకాశాలు : వైజాగ్‌లో నూతనంగా ప్రారంభించబోవు మా సంస్థ నందు పనిచేయుటకు 10th, ఇంటర్, డిగ్రీ చదివిన యువతి, యువకులు కావలెను. పూర్తి వివరాలకు సంప్ర : 79892 80848 [V-6347]

■ రామకృష్ణ గ్రూపు, (India No.1) న్యూ ఢిల్లీ, ముంబాయి, కలకత్తా, అహ్మదాబాద్, హైదరాబాద్, విజయవాడ బ్రాంచీల కొరకు AGM, GM, మేనేజర్స్, MM, DO, HR, PRO, సూపర్‌వైజర్స్, అడ్మిన్స్, ఫీల్డ్ ఆఫీసర్స్, టీమ్ లీడర్స్, అడ్వైజర్లు, అకౌంటెంట్స్, డ్రైవర్లు, టెలీకాలర్స్, PA/PS, VRS, రిటైర్డ్, Ex. సర్వీస్‌మెన్ మొ॥ వారు M/F కావలెను. భో+ వ+ మంచిజీతం. ✆ 94916 51122, 94918 21122 [B-1206489]

■ Part Time Job (5 am to 9 am) : వేకువ జామునే కార్ వాష్‌లో పనిచేయుటకు యువకులు కావలెను. Birla Junction, Asilametta & Gajuwaka. జీతం : 5,000/-. ఫోన్: 79815 73064, 93466 88288 [V-11791]

■ Wanted Sales Executives (M/F) age Below 35 Years Walk - in - From 11am to 5 pm, Jewel Park, Ramatalkies Road. Ph : 93915 66555 [V-17856]

■ ప్రముఖ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ కంపెనీలో డెలివరీ ఎగ్జిక్యూటివ్స్‌గా పనిచేసుకుంటూ మంచి ఆదాయం సంపాదించుకునే అవకాశం. 04041892546 [G-7994]

■ Wanted Male Principals and Marketing incharges Qualification Any Degree, Age Limit: 30 to 45 years, Salary Upto: 30,000/- Location: Vizag. Contact: 8008557071 [G-4906]

■ అన్ని కులముల వారికి సంబంధములు చూపించబడును. స్త్రీలకు ఫీజు లేదు. బ్రాంచి చేయు వారు, ఏజెంట్లు, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ✆ 94920 33897, 9490416355 (W) www.rohinimarriagelines.com [B-607]

■ రామకృష్ణ గ్రూపు, (India No.1) న్యూ ఢిల్లీ, ముంబాయి, జైపూర్, కలకత్తా, అహ్మదాబాద్ బ్రాంచీల కొరకు 10th ఆపైన చదివిన 20-50 సం.ల వయస్సు గల వారు కస్టమర్‌కేర్ కొరకు , టెలీకాలర్స్/అడ్మిన్లు స్త్రీలు మాత్రమే కావలెను. భో+వ+మంచి జీతం. ఇంటర్వ్యూ: విజయవాడ. ✆ 92814 52830, 92814 52840. [B-1255408]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్‌నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18K. Ph: 9160900024/ 9640400073 [H-793666]

■ Site Engineers, Quantity Surveyors, Electrical Engineers Required, 5 years. Experience in Construction Field (Job Location:Vizag Surroundings), CNR Infratech, ✆ 73862 42227, Mail ID:cnrinfratech18@gmail.com [T-3885]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.